విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శుక్రవారం 29 నవంబర్ 2024 పేజీలు :6 వేల : 2.00


## ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాలు చేసేందుకు

# ప్రయత్నిస్తే కఠిన చర్యలు



**తెలంగాణ స్టేట్ ఇంచార్జ్, భాస్కర్ చారి, నవంబర్ 28, మనవార్త.** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులను కన్నబిడ్డల్లా చూడాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, గురుకులాలను తరచూ తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల్లో తరచూ ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటుచేసుకోవడంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. విద్యార్థులకు పరిశుభ్ర వాతావారణంలో పౌష్టికాహారం అందజేయాలి. మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాం. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు డైట్ ఛార్జీలు పెంచాం. ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాల్జేసేందుకు యత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. బాధ్యులైన వారిపై జిల్లా కలెక్టర్లు వేటు వేయాలి. వదంతులతో భయాందోళనలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల్లోంచి తొలగించేందుకూ వెనుకాడబోము అని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

## అణ్వాయుధ దాడికి పుతిన్ ఆదేశం

# ప్రపంచదేశాల ఆందోళన



**మన వార్త** ప్రపంచమంతా ఎంతగానో భయపడుతున్నట్లే రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆదేశాలు జారీ చేశారు. ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన అణు క్షిపణి సాతాన్‌-2ను ఉక్రెయిన్‌పై ప్రయోగించాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ తొలిసారిగా ఆదేశాలు జారీ చేశారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా భయాందోళనలు నెలకొన్నాయి. ఉక్రెయిన్‌కు అణ్వాయుధాలు అందించడం గురించి పశ్చిమ దేశాలు యోచిస్తున్న సమయంలో పుతిన్ నుంచి ఈ ఆదేశాలు వెలువడటం గమనార్హం. రష్యాలో రూపొందిన సాతాన్‌-2 క్షిపణి ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన అణు క్షిపణి. దీనికి ఏకకాలంలో డజన్ల కొద్దీ అణ్వాయుధాలను మోసుకెళ్లగల సామర్థ్యం ఉంది. ఈ అణు క్షిపణి బరువు 208.1 టన్నులు. ఇది 10 టన్నుల వరకు పేలోడ్‌ను మోయగలదు. దీని స్ట్రైక్ రేంజ్ 35 వేల కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఈ వివరాల ఆధారంగా ఈ క్షిపణి ఎంత ప్రమాదకరమో ఇట్టే ఊహించుకోవచ్చు. రష్యా ఇప్పుడు ఈ క్షిపణికి ఆర్ఎస్‌-28 సర్మత్ అనే పేరు పెట్టింది. ప్రపంచదేశాలు దీనిని సాతాన్‌-2 పేరుతో పిలుస్తున్నాయి. దీనిని రష్యా విజయవంతంగా పరీక్షించిన తర్వాత, 2023లో దీనిని సైన్యంలో చేర్చింది. ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలైన తర్వాత రష్యా ఈ క్షిపణిని పరీక్షించింది. ఈ క్షిపణిని ఆధునిక అవసరాలకు అనుగుణంగా అప్‌గ్రేడ్ చేశారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## 10వ తరగతి పరీక్షల్లో భారీ మార్పులు

# 100 మార్కుల పేపర్..!



**మన వార్త** 10వ తరగతి పరీక్షలకు మరో మూడు నెలల సమయం ఉంది అనగా.. విద్య శాఖా కీలక నిరణుం తీసుకుంది. 10వ తరగతి ఎగ్జామ్ పాటర్న్ లో మార్పులు చేసింది. ఇక పై వంద మార్క్ ల పేపర్ ఉండనున్నట్లు పేర్కొంది. అయితే ఇప్పటివరకు 100 మార్కుల పరీక్షలో 80 మార్క్ లకు మాత్రమే పరీక్ష పేపర్ ఉండేది. మిగిలిన 20 మార్క్ లు ఇంటర్నల్ పరీక్షలు ఉండేవి. కానీ ఇక నుండి ఆ ఇంటర్నల్ మార్క్స్ విధానాన్ని ఎత్తివేస్తునట్లు విద్యా శాఖ ప్రకటించింది. పరీక్షలో నేరుగా వంద మార్క్ ల పేపర్ ఉండనున్నట్లు తెలిపింది. ఇక ఈ విషయంలో తదుపరి చర్యల పై దృష్టి సారించాలని.

## విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలి

# జిల్లా కలెక్టర్లకు సీఎం సూచన..




**మన వార్త** విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాల విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడాలని తెలిపారు. పిలల్లలకు పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ఆదేశించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాశీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ ఛార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు.. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని సీఎం హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.

## ఏ సి బి కీ పట్టుబడిన అవినీతికి అధికారి



**హన్మకొండ నవంబర్ 28(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో లంచం డిమాండ్ చేసిన ఏఈ కార్తీక్ ని ఏ సి బి అధికారులు పట్టుకున్నారు 9 లక్షల రూపాయల కాంట్రాక్ బిల్లుల ఫైల్ క్లియరెన్స్ కోసం వర్ధన్నపేట మండలం కడారి గూడెంకు చెందిన మాజీ సర్పంచ్ సతీష్ ను 5వేల రూపాయలు ఏఈ కార్తీక్ డిమాండ్ చేశారు. నేరుగా మాజీ సర్పంచ్ సతీష్ కు ఫోన్ చేసి డబ్బులు ఇస్తేనే బిల్లుల క్లియరెన్స్ ఇస్తా అని కార్తీక్ అధికారి చెప్పాడు చేసేది ఏమీ లేక బాధితుడు సతీష్ ఏసీబి ని ఆశ్రయించడు హరిత కాకతీయ హొటల్ లో లంచం తీసుకుంటుండగా ఏఈ కార్తీక్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండిట్ గా పట్టుకొని, జిల్లా పరిషత్ కార్యాలయంలో విచారణ జరిపారు. ఏసీబీ అధికారుల దాడితో ఒక్కసారిగా అప్రమత్తమైన లంచగొండి అధికారులు అవినీతి అధికారి గురించి ఏసీబీ అధికారులకు సమాచారం అందించిన కడారిగూడెం మాజీ సర్పంచ్ సతీష్ నీ పలువురు అభినందించారు.

## 30న తెలంగాణలో పాఠశాలలు బంద్..!




తెలంగాణలో ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 30న ప్రభుత్వ పాఠశాలల బంద్కు ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్.మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని, విద్యార్థులు చనిపోతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు సమస్యలతో సతమతం అవుతున్నాయని, రక్షణ కరువై, పర్యవేక్షణ లేకుండా పోతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమైన విద్యారంగానికి మంత్రి లేకుండానే 1 సంవత్సరం గడిచిందన్నారు. ఈ సమస్యలపై కనీసం సమీక్ష చేసే పరిస్థితి రాష్ట్రంలో లేకుండా పోయిందన్నారు. అందుకే ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 30న ప్రభుత్వ పాఠశాలల బంద్ ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తుందని పేర్కొన్నారు. తక్షణమే సీఎం విద్యాశాఖ, వసతిగృహాలు, గురుకులాలు, కేజీబీవీలపై రివ్యూ చేసి, సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ కోరింది. విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేసింది. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమస్యపై ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని, 30న రాష్ట్ర వ్యాప్తంగా బంద్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది.

## ఎల్కతుర్తిలో మహనీయుడు జ్యోతిరావు పూలేకు ఘనమైన నివాళి



**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు...**

**ఎల్కతుర్తి నవంబర్ 28( మన వార్త ప్రతినిధి అడ్డూరి అనిల్ )**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో అణగారిన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన,మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పూలతో పూలే చిత్రపటానికి ఘనమైన నివాళులర్పించారు ఇంద్రసేనారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ సమాజంలో కుల వివక్షత అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు కల్పిస్తూ విద్యపై మళ్లించి వెలుగులు నింపిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు ఇవే కాకుండా స్వేచ్ఛ సమానత్వం జ్ఞానం మూడు నమ్మకాల ఆచారాలకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ స్త్రీలకు విద్య పైపు మళ్ళించడం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బలహీన వర్గాలకు జ్ఞానం అందించాలనే సంకల్పంతో తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యను మొదటగా బోధించిన తరువాత గ్రామ గ్రామాన తిరుగుతూ విద్య బోధన నేర్పిన తను ఆ ఫలాలే ఇప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలలో చీకటి నుండి చీల్చుకుంటూ వచ్చిన వెలుగుల వలె వెలుగుతున్నారని అన్నారు ఇలాంటి గొప్ప సంస్కరణలు చేసిన విద్యావేత్త ఉద్యమకారుడికి మరోసారి ఘనమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి మాజీ అధ్యక్షుడు సంతాజి మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్ సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరం వెంకటేష్ బొల్లె పోగు రమేష్ బాబు కడారి సురేందర్ బొంకూరి ఐలయ్య గోపాల్పూర్ ఉపసర్పంచ్ స్వేచ్ఛ దామెర మాజీ వార్డ్ మెంబెర్ రాజేశ్వరరావు యూత్ కాంగ్రెస్ నాయకులు అంబాల శ్రీకాంత్ ( బక్కి )శనిగరపు సాహూ, నితిన్, గూడెల్లి నవీన్ కోరే పున్నం చందర్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంబా భవానీ అమ్మవారు అండగా ఉండాలి



**-ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి..**

**మహబూబ్ నగర్. నవంబర్ .28. మన వార్త ప్రతినిధి :**

అంబా భవానీ అమ్మవారు నూతన కమిటీకి అండగా ఉండి మంచి కార్యక్రమాలకు నూతన కమిటీ శ్రీకారం చుట్టాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. గురువారం భవసాగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాలలో మీరు స్ఫూర్తి నింపాలని, మీరు తీసుకునే ఏ నిర్ణయం అయిన భవసాగర్ క్షత్రియ సంక్షేమం కోసమే కాకుండా , అంబా భవానీ దేవాలయం అభివృద్ధి మరియు సమాజం అభివృద్ధి అందులో భాగం ఉండేవిధంగా దూరదృష్టితో పనిచేయాలని ఆయన సూచించారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన విశ్వనాథ్ బండేకర్ కు సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు అంబా భవానీ అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాగురావు నామాజీ, ఉమేష్ కుమార్, కృష్ణ బగడే తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి హమీద్ బియ్యం వితరణ



**గంభీరావుపేట నవంబర్ 28 మన వార్త (ప్రతినిధి )**

కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆదేశాల మేరకు ఇ రోజు గంభీరావుపేట న్యూ హనుమాన్ నగర్ కాలానికి చెందిన మండ్ల రాజం సతీమణి మండ్ల సరూప గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు, మృతురాలికి ముగ్గురు ఆడపిల్లలు, ఉన్నారు, విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి హమీద్ మనసు చెల్లించి అట్టి నిరుపేద కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తృణప్రాయంగా 25 కేజీల సన్నబియ్యాన్ని వితరణగా ఆ కుటుంబానికి ఇవ్వడం జరిగింది ఈ కుటుంబానికి అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని భరోసా కల్పించారు, ఇట్టి కార్యక్రమానికి సోషల్ మీడియా కన్వీనర్ గౌరీ శంకర్, సీనియర్ నాయకులు బంగ్లా రాజు గౌడ్ జంగం రాజులు, యువ నాయకులు రాజశేఖర్ మరియు తదీతరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం ను తనిఖీ చేసిన జగిత్యాల అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్



**జగిత్యాల ,నవంబర్ 28 (మన వార్త ప్రతినిధి సాకేత)**

పట్టణంలోని ఓల్డ్ హై స్కూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జగిత్యాల అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం కు సంబంధించిన స్టాక్ రిజిస్టర్ ,టెస్ట్ రిజిస్టర్, బియ్యం నిల్వలను మరియు కిచెన్ రూమ్, డైనింగ్ హాల్ ,వంట పాత్రలను , వాషింగ్ ఏరియా ను తనిఖీ చేశారు . విద్యార్థులకు రోజు మెనూ ప్రకారం వంట చేస్తున్నారా .లేదా . అనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల తో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు ,ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్ ,విద్యా దేవి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల డిసిఆర్బి డీఎస్పీగా సురేష్ బాధ్యతలు



**జగిత్యాల, నవంబర్ 28 (మన వార్త ప్రతినిధి సాకేత)**

జగిత్యాల జిల్లా కేంద్రంలో డిస్టిక్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గా సురేష్ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించడం జరిగింది.

## మెట్రో ద్వారా ట్రాఫిక్ సమస్యలు శాశ్వతంగా తీరుతాయి..



**మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 28 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : దశాబ్ద కాలంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఉత్తర హైదరాబాద్ ప్రాంతంలో కూడా జనాభా భారీగా పెరిగింది, ఇక్కడి ప్రజలు నిత్యం ఉద్యోగరీత్యా హైదరాబాద్ లోని పలు ప్రాంతాలకు ప్రయాణించడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుందని,ఈ సమస్యను పరిష్కరించాలంటే .రెండవ దశ మెట్రో రైల్ కనెక్టివిటీ నిర్మాణంలో భాగంగా. 1. జి.బి.ఎస్.నుండి మేడ్చల్ (20కి.మీ) 2. పారడైజ్ నుండి కండ్లకోయ (22 కి.మీ)3 .తార్నాక నుండి కీసర (20 కి.మీ) 4. బోయింపల్లి నుండి గండి మైసమ్మ (21కి.మీ) 5. జె.బి.ఎస నుండి శామీర్ పేట్ (22 కి.మీ) మేరకు రెండవ దశలో మెట్రో రైల్ కనెక్టివిటీని ఏర్పాటు చేయాలని, తద్వారా హైదరాబాద్ నగరమంతా అభివృద్ధి చెందడమే కాకుండా ప్రజల ఎదుర్కుంటున్న ట్రాఫిక్ సమస్యలు కూడా శాశ్వతంగా తీరుతాయని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.వి.ఎస రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా మెట్రో సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

## చిల్లర రాజకీయాలు కాదు అభివృద్దే మా నినాదం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ . నవంబర్ 28. మన వార్త ప్రతినిధి** :

చిల్లర రాజకీయాలు కాదు అభివృద్దే మా నినాదం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మెట్టు గడ్డ ప్రాంతంలోని బాల సదన్ లో 1 కోటి 35 లక్షల రూపాయలతో చిల్డ్రన్స్ హోం అధునాతన భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో అరకొర వసతులతో నడుస్తున్న ఈ బాల సదన్ ను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి అధునాతన భవన నిర్మాణానికి అనుమతులు తీసుకురావడం జరిగింది అని ఆయన చెప్పారు. ఈ భవనాన్ని సంవత్సరం లోపు పూర్తి స్థాయిలో నిర్మాణం చేసుకుని అందుబాటులోకి తెస్తామని అనంతరం ఈ బాల సదన్ లో 5 సంవత్సరాల లోపు బాలబాలికలకు ప్లే స్కూల్ మాదిరిగా ఉండేటట్లు అందుబాటులో తెస్తామని, తల్లిదండ్రులు ఏవిధంగా అయితే శ్రద్ధ తీసుకుంటారో అలాగే ఈ బాల సదన్ లో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కేవలం అనాధ పిల్లలే కాకుండా పట్టణంలోని చిన్నారులు ఎవరైనా ఇక్కడ చేరవచ్చు అని ఆయన చెప్పారు.గత పది సంవత్సరాలుగా ఇలాంటి సంస్థల్లో ఉండాల్సిన వసతులు గురించి పట్టించుకోలేదని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. రానున్న రెండు సంవత్సరాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ గురుకులాలు సొంత భవనాలు నిర్మించుకుని సొంత భవనాల్లో కొనసాగే విధంగా చర్యలు తీసుకుంటామని, ఎక్కడెక్కడ లోపాలు ఉన్నాయో అక్కడ సరిదిద్దుకొని మంచి పరిపాలన అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో. కౌన్సిలర్ రోజా తిరుమల వెంకటేష్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి జరీనా బేగం , సిడిపిఓ శైలశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను చెల్లించాలి



**-ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ అక్బర్ ఆలీ డిమాండ్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 28 (మన వార్త ప్రతినిధి)**

సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను చెల్లించాలని, గతంలో 18 రోజుల సమ్మె సందర్భంగా ఒప్పందంలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, తక్షణమే ఈఎస్ఐ అమలకు కృషి చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్- %ూాxుఖజ% జనరల్ సెక్రెటరీ ఎస్కె అక్బర్ ఆలీ డిమాండ్ చేశారు. గురువారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లో రైటర్ బస్తి కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు గతంలో అంగీకరించిన దాని ప్రకారం తక్షణమే జీవో నెంబర్ 22ను అమలుచేసి వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధంగా జేఏసీతో అయిన ఒప్పంధం ప్రకారం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.చేస్తున్న పని ఆధారంగా స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతినెలా ఏడవ తేదీలోగా వేతనాలు చెల్లించాలని నిర్ణయించినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో పది నుంచి 20 తారీకు వరకు వేతనాలు చెల్లించడం లేదని, దీనివల్ల కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈరోజు సింగరేణిలో గుర్తింపు సంఘంతో జరుగుతున్న స్ట్రక్చరల్ సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని పెంచుతామని ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే వేతనాల పెంపుద లకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు ఏఐటీయూసీ కృషి చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో జరిగే కాంట్రాక్ట్ కార్మికుల పోరాటాలలో ఏఐటియుసి అగ్రభాగాన ఉంటుందని అందుకు కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు క్రిస్టఫర్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశానంలో వృద్ధురాలిని వదిలేసిన ఘటన మరువకముందే న్యాయం కోసం పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిన మరో వృద్ధురాలు



**జగిత్యాల, నవంబర్ 28 ( మన వార్తా ప్రతినిధి సాకేత)**

కన్న కొడుకులు పట్టించుకోకుండా పింఛను డబ్బుల కోసం పైశాచికంగా ప్రవర్తించి నెట్టివేయడంతో శ్మశానంలోనే బతుకు నెట్టుకొస్తున్నా వృద్దురాలి హృదయ విదారకమైన ఘటన మరువక ముందే మరో వృద్దురాలు తన ముగ్గురు కుమారులు ఇంట్లో నుండి గెంటి వేశారంటు పోలిస్ స్టేషన్ మెట్లేక్కిన ఘటన జగిత్యాల పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.జగిత్యాలపట్టణం విద్యానగర్ కు చెందిన గంగవ్వకు ముగ్గురు కొడుకులు. గంగవ్వ తన భర్త మరణించక ముందు పెద్దమనుషుల సమక్షంలో తన చిన్న కొడుకు వద్ద ఉండుటకు నిర్ణయంచుకున్నారు . కొంత కాలం తరువాత భర్త మరణించడంతో చిన్నకొడుకు వద్దే ఉంటుంది .కొన్ని నెలల క్రితం తన చిన్న కొడుకు అనారోగ్యం తో మరణించాడు. కొడుకు మరణించిన తరువాత గంగవ్వ కోడలు నీకు మిగతా కొడుకులు ఉన్నారుగా అంటూ ఇంట్లోనుండి గెంటివేయడంతో గంగవ్వ పెద్దమ్మ కూతురైన చంద్రవ్వ వద్ద తలదాచుకుంది.తన దగ్గరున్న నగలు ,డబ్బు తో పాటు పొలం,ఇల్లు చిన్నకొడుకు కు ఇచ్చావంటు మిగితా ఇద్దరు కొడుకులు తమ ఇంటికి రానివ్వడం లేదంటూ తనకు న్యాయం చేయాలంటూ పెద్దమ్మ కూతురైనా చంద్రవ్వ తో కలిసి పట్టణ పోలిస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది.

## మహాత్మ జ్యోతిభా పూలే 134వ వర్ధంతి ఘనంగా నిర్వహించిన...



**-అణగారిన ప్రజల హక్కల పోరాట కమిటీ..**

మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 28 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :సామాజిక సాంఘిక విప్లవ జ్యోతి మహాత్మ జ్యోతిభా పూలే 134వ వర్ధంతి, ఓల్డ్ ఆల్వాల్, అంబేద్కర్ నగర్ కాలనీలో ఘనంగా అణగారిన ప్రజల హక్కల పోరాట కమిటీ,జజ్జ నకకళా మండలి,గద్దర్ అభిమానులసంఘం,తెలంగాణ అంబేద్కర్ యువ జన సంఘాల ఆధ్వర్యంలో గొప్పగా నిర్వహించి పూలే విగ్రహానికి నివాళులు, అర్పించారు.మహాత్మా జ్యోతిబా పూలే మహారాష్ట్ర, పూణేలో 1827 ఏప్రిల్ 11 న అట్టడుగు వర్గంలో జన్మించి నాటికే మనుధర్మం నాల్గు పాదాలమీద నడుస్తుంది.కులవ్యవస్థలో అట్టడుగున ఉన్న అస్పృస్యుల లాగే సమాజములో పురుషులకు సమానంగా ఏమాత్రం అవకాశాలుపంచుకొనే పరిస్థితి లేదు.ముఖ్యంగా బాలికలు పాఠశాల వెళ్లి చదువుకోవడం తప్పుగా భావించేవారు. అటువంటి పరిస్థితులను మార్చాలని పూలేనడుంబిగించారు.తన సతీమణి అయిన సావిత్రి బాయిపూలే చదువు నేర్పించి టీచర్ గా తాయారు చేసి బడుగు బల హీన వర్గాల పిల్లలకోసం ఆశ్రమ పాఠశాలలు ఏర్పటు చేసి చదివించాడు.ఇది అగ్రకుల భ్రమనిస్టులకు మానువాదులకి జీర్ణించుకోలేకపోయారు.పూలే తండ్రికి ఊర్లో వారందరూఇంటికి వెళ్లి పిర్యాదు చేయడంతో, సొంత తండ్రి అప్పటికే పెళ్లి అయిన పూలేను ఇంటి నుంచి వెళ్లగొట్టాడు. స్త్రీలకు విద్యను తన ఇంటినుంచే ప్రారంభిచాడు అని వక్తలు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.వెన్నల,తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్. 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, పిసిసి డెలాగేట్.ఆర్.చంద్రశేఖర్, జే.భాస్కర్. ఎన్.అశోక్ రెడ్డి. సి.యల్.యాదగిరి. బి. సురేందర్ రెడ్డి. జి.రాజయ్య, సి.ఎన్.ఉదయ్ కుమార్, ఎమ్.వి.సూర్య కిరణ్, బల్వంత్ రెడ్డి, ఏ.శివకుమార్, యస్.శివశంకర్,ఈగ లావణ్యకృష్ణ, విజయలక్ష్మి, నిర్మల,రమా, శకుంతలనాయుడు, నాగేశ్వర్ రావు, రాజసింహ రెడ్డి ,రైల్వే బాలరాజ్ శేఖరన్, శివా, దప్పు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే కు నివాళులు అర్పించిన వెన్నెల గద్దర్




**మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 28 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతి అంబేద్కర్ నగర్ పూలే విగ్రహం వద్ద ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఏ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథిగా తెలంగాణ సాంస్కృతిక రంగం చైర్మన్ వెన్నెల గద్దర్ పాల్గొన్నారు. తెలంగాణ సాంస్కృతిక చైర్మన్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ.కుల వివక్ష అంటరానితనం పై పోరాడి బడుగు బలహీన వర్గాలకు హక్కులు మహిళలకు విద్య అవకాశాలు కల్పించిన గొప్ప సంఘ సంస్కర్త అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్,అశోక్ రెడ్డి,చంద్రశేఖర్,సి ఎల్ యాదగిరి,సురేందర్ రెడ్డి,యాద లయ్య, శివకుమార్,సంజీవ్ కుమార్,రాజసింహారెడ్డి,నాగేశ్వరరావు,బల్వంత్ రెడ్డి,సంతోష్ రెడ్డి,లింగం,కేబుల్ శేఖర్,నజీర్,శకుంతల నాయుడు,రమాదేవి,నిర్మల,లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా ను యువత సద్వినియోగం చేసుకోవాలి



**జగిత్యాల, నవంబర్ 28 ( మన వార్త ప్రతినిధి సాకేత)**
జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మెగా జాబ్ మేళా యొక్క ఉద్దేశమని ,ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాల్ని కల్పించేందుకు డిసెంబర్ 11 వ తేదీన ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో మెగా జాబ్ మేళా ను జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వివరిస్తూ ,ఈ జాబ్ మేళా కు సంబంధించిన పోస్టర్ ను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ ఆవిష్కరించారు. పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఈ యొక్క జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు.ఇందులో సుమారు 50 కంపెనీల సహాయంతో ఐటీ ,బ్యాంకింగ్, ఫార్మసీ,మొదలు రంగాలలో 2000 మంది నిరుద్యోగులకు ఉ ద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలను నిర్వహించి అర్హులకు ఇంటర్వ్యూల అనంతరం నియామక పత్రాలు అందజేస్తారని దానికోసం ఉత్సాహవంతులైన యువతీ, యువకులు ఈ యొక్క జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అర్హులైన యువతీ యువకులు పూర్తి వివరాలను ద్వారా స్వయంగా సమర్పించి పేరు నమోదు చేసుకోవాలని సూచారు. ఏమైనా సందేహాలు ఉంటే సంబధిత పోలీస్ స్టేషన్ లో సంప్రదించగలరని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, డిఎస్పిలు రవీంద్ర కుమార్, రఘు చందర్, రాములు కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు జ్యోతి రావు పూలే ఆదర్శాలను పాటించాలి




**మేడ్చల్ జిల్లా నవంబర్ 28 మన వార్త ప్రతినిధి అంతోని :** శామీర్ పేట్ లో సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు సమాజం లో అందరు సమానమే అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని, దాని కోసం అహర్నిశలు కృషి చేసి విద్యా వ్యాప్తి కోసం, అంటరాని తనాన్ని రూపుమాపడం కోసం పాటుపడిన మహాత్ములని అన్నారు. సమాజం లో ప్రతి ఒక్కరు జ్యోతి రావు పూలే ఆదర్శాలను పాటించి మానవ సహిత సమాజ నిర్మాణానికి ముందుకు రావాలని అఫ్జల్ ఖాన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్ తో పాటు నాయకులు వంగ వెంకట్ రెడ్డి, పి నర్సింహా రెడ్డి, మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్, సమీర్ ఖాన్, కె . శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 28 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పూలే త్యాగాలను, సమాజంలో సమానత్వం కోసం చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ ప్రసంగించారు.పూలే ప్రజల హక్కుల కోసం ముఖ్యంగా మహిళలవిద్య,అన్యాయాల పరిష్కారం,మరియు సామాజిక సమానత్వం కోసం చేసిన కృషిని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమానికి పలువురు బీఆర్ఎస్ నేతలు,స్థానిక నాయకులు,మల్కాజ్గిరి ప్రజలు హాజరై మహాత్మ పూలే సేవలను స్మరించుకున్నారు.

# మతం కన్నా మానవత్వం గొప్పది

**-కులం కన్నా గుణం గొప్పది...**
**-అంటున్నాడు ఓ నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్....**



**వేములవాడ నవంబర్ 28 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
గురువారం రోజున వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన కోరుట్ల నుండి ఖర్జూర్ బాదం హల్వా ఆయుర్వేదిక్ డాక్టర్ రమణ వారి సతీమణి భారతి కి రాజన్న దర్శనం అనంతరం స్వామి వారి పట్టు వస్త్రంతో గొప్ప మనసుతో సన్మానించిన వికలాంగుడు ఓదెల నరేష్కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ రమణ వారి సతీమణి భారతి అక్క బావల భావించిన వికలాంగుడు ఓదెల నరేష్ ఆయుర్వేదిక్ డాక్టర్ రమణ వారి కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వేములవాడ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాడు. వికలాంగుడు ఓదెల నరేష్.

## సుజాతనగర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మలోతూ రమాదేవి ని మర్యాదపూర్వకంగా కలిసిన టీజేఎంయు రాష్ట్ర జిల్లా నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 28 (మన వార్తా ప్రతినిధి)**
సుజాతనగర్ మండలానికి కొత్తగా చార్జ్ తీసుకున్న ఎస్ఐ మాలోతు రమాదేవిని తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొప్పుల రమేష్, జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి బుకే ఇచ్చి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల పాల్గున, జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్, రాష్ట్ర ఆర్గనైజర్ కొప్పుల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ, నియోజకవర్గ అధ్యక్షులు ప్రేమ్, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు సతీష్, మహేష్ పాల్గొన్నారు. అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మలోతు రమాదేవి మాట్లాడుతూ సమాజంలో మీడియా పాత్ర చాలా గొప్పదని సమాజానికి ఉపయోగపడే విధంగా మీడియా ఏ సమస్య అయినా నా దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కారిస్తానన్నారు.

# త్వరలోనే సమస్యకు పరిష్కారం చూపిస్తానన్న మర్రి రాజశేఖర్ రెడ్డి..



**మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 28 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** :మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని వెంకటాపురం డివిజన్ బొహారా కమ్యూనిటీకి సంబంధించిన స్కూల్, శ్మశానవాటికలను సందర్శించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.టీచర్స్ కాలనీలోని బొహారా కమ్యూనిటీ కి చెందిన శ్మశానవాటిక మరియు ఎం.ఎస్.డి స్కూలు,కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని పెద్ద కమేళ ను ఆనుకొని ఉండడంతో సమస్య తలెత్తింది,పెద్ద కామేళ ప్రాంతంలోని 134 బిల్డింగ్లకు సంబంధించిన డ్రైనేజీ వ్యవస్థ బొహారా శ్మశానవాటిక మరియు స్కూల్ క్రింది నుండి ప్రవహిస్తుంది,పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కంటోన్మెంట్ సి.ఈ.ఓ కు,జిహెచ్ఎంసి కమీషనర్ కు పరిస్థితిని వివరించానని, త్వరలోనే సమస్యకు పరిష్కారం చూపిస్తానని అన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..



**మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 28 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయాన్ని కోరుతూ దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా సి. ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను మరియు ఎల్.ఓ.సి పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.లబ్ధిదారుల వివరాలుమౌలాలి 138 డివిజన్ కు చెందిన తస్లీమా సరియా36,000బిర్జీస్ ఫాతిమా 16,000వాహబ్ 60,000గురుస్వామి18,000శివయ్య 42,000 ల చెక్కులను.శామ్యూల్ రాజు ఒక లక్ష పదివేల రూపాయల ఎల్. ఓ .సి పత్రాన్ని,సయ్యద్ అహాద్ పాషా ఒక లక్ష యాభైవేల ఎల్. ఓ.సి మచ్చ బొల్లారం డివిజన్ కు చెందిన పద్మావతి రెండు లక్షల రూపాయల ఎల్. ఓ.సి. వినాయక్ నగర్ కు చెందిన ఇందిరా భాయ్ ఒక లక్ష రూపాయల ఎల్. ఓ. సి పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో రావుల అంజయ్య, అమీనుద్దిన్, ఉస్మాన్, సంతోష్ నాయుడు, సాయి గౌడ్, ఇబ్రహీం, సాయికిరణ్, తదితరులు ఉన్నారు.

## రాజన్నను దర్శించుకున్న తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మరియు కాంగ్రెస్ నాయకులు



**వేములవాడ నవంబర్ 28 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వేములవాడ ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన రాజన్నను దర్శించుకున్న తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాంగ్రెస్ నాయకులు రేణిగుంట్ల గణేష్ గుప్తా గురువారం రోజున రేణిగుంట్ల గణేష్ గుప్తా మరియు వారి మిత్రులు వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి రాజన్నకు ప్రీతిపాత్రమైన కోడె ముక్కు చెల్లించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వేద పండితులు ఆశీర్వదించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసినారు.వీరివెంట వేములవాడ వాసవిఅన్నపూర్ణ నిత్యానదాన సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ పవన్ కుమార్ ఉన్నారు.

# దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి...



**మేడ్చల్ జిల్లా నవంబర్ 28 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం చేసిన మహానాయకులు కేసీఆర్. తెలంగాణ ఉ ద్యమాన్ని మలుపు తిప్పిన నవంబర్ 29, 2009న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను మరొక్కసారి గుర్తు చేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నవంబర్ 29న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో దీక్ష దివస్ కార్యక్రమం ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా పార్టీ అధ్యక్షులు శంబిపురం రాజు, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి తెలిపారు.స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినం నవంబర్ 29 వ తేదీన చేపట్టే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని దుండిగల్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,అనుబంధ సంఘాలతో జిల్లా స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నవంబర్ 29వ తేదీన దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించవలసిన విధివిధానాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్ష దివస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ, ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో మళ్లీ రగిలించే విధంగా జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

## అణగారిన వర్గాల విద్య అభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే



**మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 28 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మల్కాజ్గిరి నియోజకవర్గం వెంకటాపురం డివిజన్ అంబేద్కర్ నగర్ అంబేద్కర్ స్టాచ్యూ దగ్గర రాష్ట్ర ఓబిసి నాయకులు చిత్రాల సంతోష్ సాగర్ ఆధ్వర్యంలో 134 మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి 135 వెంకటాపురం డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ టిఎన్.సంజీవ్ కుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు శివకుమార్, సాయికుమార్, నందకుమార్, సాయినాయుడు, రాజ్ కుమార్, ముత్యాలు, శివ శంకర్, సలావుద్దీన్, గౌస్, ప్రదీప్ ,రేవంత్ నాయుడు, పాల్గొన్నారు.అణగారిన వర్గాల కోసం విద్యాభివృద్ధి సామాజిక అంశాల గురించి పెద్ద ఎత్తున కృషి చేశారు అని అన్నారు.

## అమరజీవి కామ్రేడ్ పోటు ప్రసాద్ సంతాప సభ నిర్వహించిన సుజాతనగర్ మండల సమితి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 28 (మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సుజాతనగర్ గ్రామంలో ఖమ్మం జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పోటు ప్రసాద్ సంతాన సభ నిర్వహించారు జరిగినది పోటు ప్రసాద్ గారు లేని లోటు సిపిఐ పార్టీకి తీరని లోటు అని వక్తలు వ్యాఖ్యానించారుఈ యొక్క కార్యక్రమంలో సుజాతనగర్ మండల కార్యదర్శి భూక్య దశ్రు సంయుక్త కార్యదర్శి కొమారి హనుమంతరావు జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు భూక్య శ్రీను బొడ్డు కేశవరావు లావుడ్యా గోపి కొమరి కృష్ణ, దండు నాగేశ్వరావు భూక్య రాజేష్ భూక్య రవి గడ్డం రాజేందర్ జంపాల హనుమంతరావు మండే నాగేశ్వరరావు వీర్ల మల్లేష్ వీర్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్గటూర్ మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం...




**-కారు ఆటో ఢీ పలువురికి తీవ్ర గాయాలు...**

**జగిత్యాల ,నవంబర్ 28 (మన వార్త ప్రతినిధి సాకేత)**

జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం స్థంభం పల్లి గ్రామం స్టేజి దారిలో ఈ ఘటన జరిగింది. కారు, ఆటో ఢీ కొట్టుకోవడంతో ఆటోలో ప్రయాణిస్తున్న మంచిర్యాల జిల్లా లక్షెట్ట్ పేట మండలం ఇటిక్యాల గ్రామముకి చెందిన ఇందారపు కిరణ్, మేడి శ్రీధర్, మేడి సతీష్,గోపతి కిషోర్ లు తీవ్ర గాయాలపాలయ్యారు. అక్కడి ప్రజలు అంబులెన్స్ కి సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకొని వారిని ఆసుపత్రికి తరలించారు.

# అంగన్వాడీ కేంద్రం సందర్శన..



**జమ్మికుంట, నవంబర్ 28( మన వార్త):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం అంగన్‌వాడీ కేంద్రం -1 ను గురువారం మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు సందర్శించారు.అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలకు, వారి తల్లులకు పోషకాహారం పైనా అవగాహన కల్పించారు.పోషకాహారం తిసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. మరియు బృణహత్యాలు పైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఈ.కీర్తి,ప్రతిభ,షీబా,కీర్తన,ఎస్.కీర్తి,రక్షిత,జ్యోష్ణవి మరియు అంగన్‌వాడీ టీచర్ శారద,ఆయ శ్యామల,గర్భిని స్త్రీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# మలాల సింహ గర్జన మహాసభ ను విజయవంతం చేద్దాం..



**-డాక్టర్ వనుల రాంమూర్తి జాతీయ అధ్యక్షుడు మాల మహానాడు ఆఫ్ ఇండియా...**

**జమ్మికుంట, నవంబర్ 28( మన వార్త):** మాల మహానాడు ఆఫ్ ఇండియా కరీంనగర్ జిల్లాముఖ్య నాయకుల జమ్మికుంట ప్రెస్ క్లబ్ లో జాతీయ కార్యదర్శి మాదాస్ మహేందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా డాక్టర్ పసుల రాం మూర్తి హాజరై ఎస్సీ వర్గీకరణను రాజ్యాంగ విరుద్ధంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం భావ్యం కాదన్నారు. వర్గీకరణ మనువాదుల కుట్ర రిజర్వేషన్లను తొలగించే కుట్ర దగా చేస్తుందని మండిపడ్డారు. మందకృష్ణ మాదిగను పావుగ వాడుకుని దళితుల మధ్య చిచ్చు 30 సంవత్సరాల నుండి అగ్రవర్ణ రాజకీయ పార్టీలు కుట్ర పన్నుతున్నాయన్నారు. మందకృష్ణ మాదిగ మీద ప్రధాని మోడీకి ప్రేమ ఉంటే జాతీయ అధ్యక్షునిగా నియమించాలని డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ మాలలను కించపరచడం పై అంబేద్కను ,వివేక్ వెంకటస్వామి పై చులకన హేళన అవమాన పరుచడం చేస్తే నాలుక కోస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీని మాలలు మొదటి నుండి సపోర్ట్ చేశారు. దానికి బదులు గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు సంజీవయ్య ను ముఖ్యమంత్రిని కాంగ్రెస్ పార్టీ జతీయ అధ్యక్షులుగా ఖర్గే కు అవకాశం ఇచ్చారన్నారు. మందకృష్ణకు మాదిగలకు బీజేపీ పార్టీకి ప్రేమ ఉంటే లక్ష కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేసుకోమని అన్నారు. మాలలు అంబేద్కర్ వాదాన్ని రాజ్యాంగాన్ని బ్రతికించుకోవడానికి అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారని చెప్పారు అగ్రవర్ణ రాజకీయ పార్టీలు మాలల జనాభా తక్కువ ఉందని దుష్ప్రచారం చేయడం భావ్యం కాదన్నారు. బిట్ల మోహన్ మండల అధ్యక్షులు ,భోగం నరసయ్య, బిట్ల చంద్రమౌళి, భోగం రాజు చిన్న,బొగం రాజు పోతుల కిషోర్, తోకల పవన్, రౌతు విగ్నేష్, రౌతు సన్నీ, పోతుల రాజేష్, కట్ట రాజేందర్ ,గొల్ల సంపత్ ,పోతుల దిలీప్ తాడెం మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి



**శాయంపేట మన వార్త (నవంబర్ 28)** మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం సుమన్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఈ భారతదేశానికి మొట్టమొదటి ఉపాధ్యాయుడని, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అహర్నిశలు శ్రమించాడని తెలిపారు.అంటరాని జాతులలో వెలుగులు నింపుట కోసం మొట్టమొదటి సారి పాఠశాలను ఏర్పాటుచేసి చదువు అనే ఆయుధం అందించాడని కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రమ్మ దంపతులు అనునిత్యం సమసమాజ స్థాపన కోసం మహిళల అభ్యున్నతి కోసం కృషి చేశారని తెలియజేశారు. సమాజంలో కుల వివక్ష అంటరానితనంపై పోరాటం చేసి హక్కులు, మహిళలకు విద్యా అవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. సమాజ శ్రేయస్సుకై తమ సర్వస్వాన్ని త్యాగం చేశారని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే ని గురువుగా భావించుకొని ఆయన స్ఫూర్తితో ముందుకు సాగారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు మాజీ అధ్యక్షులు పరుమాండ్ల సురేష్, మాల మహానాడు మండల నాయకులు నాగుల కుమార్,అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు అంకేశ్వరపు కుమారస్వామి,మొగ్గం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం లో జరిగిన పనులపై సమీక్ష.



**జమ్మికుంట, నవంబర్ 28 ( మన వార్త):** జమ్మికుంట మండలం లో 2023 ఏప్రిల్ 01 నుండి 2024 మార్చి 31 వరకు జరిగిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో చేసిన పనుల పై 15వ విడత సామాజిక తనిఖీ చేపట్టుటకు ఎంపీడీఓ బీమేశ్ అధ్యక్షతన గురువారం మండల పరిషత్ కార్యాలయంలో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశం లో సామాజిక తనిఖీ ఏ విధంగా చేయడం జరుగుతుందో వివరించారు. మరియు జరిగిన పనుల రికార్డ్స్ తనిఖీ బృందానికి అందించారు. ఈ సమావేశం లో ఎంపిడిఓ బిమేశ్, ఇంచార్జి ఏపీవో లక్ష్మణ్, ఎస్ ఆర్ పి సుశీల, పంచాయితీ కార్యదర్శులు, టి ఎ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన వారోత్సవాలపై మున్సిపల్ అధికారులతో సమీక్ష..



**-వార్డులలో పనులు పూర్తి చేయాలి...**

**-మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్...**

**జమ్మికుంట, నవంబర్ 28( మన వార్త):** డిసెంబర్ ఒకటి నుండి ప్రారంభమయ్యే ప్రజాపాలన వారోత్సవాలలో భాగంగా మున్సిపల్ వార్డులలో ఉండే వార్డ్ ఆఫీసర్లు వార్డ్ కన్వీనర్ గా వ్యవహరించి, వార్డులలో ఉన్న ప్రతి సమస్యను గ్రహించి, వార్డులలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తూ, వార్డ్ ను పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్, చైర్మెన్ సూచించారు. గురువారం మున్సిపల్ వార్డు ఆఫీసుర్లు, జూనియర్ అసిస్టెంట్, రెవిన్యూ సిబ్బంది తో మున్సిపల్ చైర్మెన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ మహమ్మద్ ఆయజ్ లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమం ప్రారంభించే ముందు వాణిజ్య ప్రాంతాల్లోని అన్ని చెత్త డబ్బాలను శుభ్రం చేయాలి. డ్రెయిన్లలో పూడిక తీయడం రేపటి నుండి ప్రారంభమవుతుందని, 30 నవంబర్, 2024 లోపు సిల్ట్ ఎత్తివేత పూర్తవుతుందన్నారు. స్థానిక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడానికి కళాకారులను గుర్తించడం జరుగుతుందని, డిసెంబర్ 01 నుండి 9వ తేది వరకు నిర్వహించే కార్యక్రమంలో వారిని పాల్గొనడానికి సిద్ధంగా ఉంచాలన్నారు. కార్యక్రమం పూర్తయ్యే వరకు మునిసిపల్ సిబ్బందికి సెలవులు మంజూరు చేయబడవని తెలిపారు. వాటితో పాటు మీ వార్డులలో ఇంటి పన్ను, నల్ల పన్ను వసూళ్ళు పూర్తి చేయాలని, ఇప్పటి వరకు 49 శాతం మాత్రమే అయిందని, మిగతా బిల్లుల వసూళ్ళు పూర్తి చేయాలనీ సూచించారు.మున్సిపల్ పరిదిలోని ప్రజలు ఇంటి పన్ను, నల్ల పన్ను చెల్లించి, పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ ఈ నరేష్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణి లతో పటు పలువురు వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# హెల్మెట్ వాడండి భావితరాలకు భరోసా కల్పించండి కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి



**నవంబర్ 28 మన వార్త ప్రతినిధి**

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని నాగర్ కర్నూల్ రోడ్డు వైపు పలు వాహనాలు తనిఖీ చేయడం జరిగింది.నంబర్ ప్లేట్ లేని వాహనాలు సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం మైనర్ పిల్లలు వాహనాలు నడపడం పర్యవేక్షించారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు, కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి మాట్లాడుతూ మైనర్ లకు వాహనాలు ఇవ్వద్దని. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దనిఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపినట్లు అట్టి వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ మధ్యకాలంలో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు చాలా జరిగాయని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని వాహనాలు నడపాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వారి లైసెన్స్ రద్దుచేయబడుతుంది.అదే విధంగా భారీ జరిమానా జైల్ శిక్ష విధించబడుతుందనీ, కావున ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపకూడదు అంటూ హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణ ఈ టెక్నో పాఠశాలలో ఘనంగా నారాయణ ప్రీమియర్ లీగ్




**హన్మకొండ నవంబర్ 28(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** గ్రేటర్ వరంగల్ లోని 47 వ డివిజన్ పరిధిలో గల నారాయణ ఈ - టెక్నో పాఠశాలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నారాయణ పాఠశాలల మూడు బ్రాంచ్ ల ప్రీమియర్ లీగ్ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఎ. నాయిని రాజేందర్ రెడ్డి, కాజీపేట మండల విద్యాధికారి బి. మనోజ్ కుమార్, జోనల్ డి.జి.ఎం. రిజ్వాన హాజరైనారు. ఈ సందర్భంగాఎం.ఎల్.ఎ.మాట్లాడుతూ పిల్లలకు క్రీడల ద్వారా క్రమశిక్షణ మరియు అంకితభావం యొక్క విలువలు ఫిట్‌నెస్ మరియు వారి భవిష్యత్ శ్రేయస్సు కోసం జీవితకాల నిబద్ధతను తెలుపుతాయని అన్నారు.అనంతరం డి.జి.ఎం. మాట్లాడుతూక్రీడల యొక్క ముఖ్య ఉద్దేశ్యం శారీరక శ్రమ యొక్క ప్రాముఖ్యతను ప్రోత్సహించడం, ఫిట్‌గా ఉండటానికి, క్రమశిక్షణను నేర్చుకోవడానికి మరియు ఇతరులతో బాగా పని చేయడానికి క్రీడలు సహాయ పడతాయని ఇది రిమైండర్ గా పనిచేస్తుందని, క్రీడలు ఆడటం వల్ల జట్టుకృషి, నాయకత్వం మరియు పట్టుదల వంటి ముఖ్యమైన జీవిత నైపుణ్యాలు విద్యార్థులకు నేర్పుతాయని అన్నారు.ఈ రోజున, దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు మరియు క్రీడా సంస్థలు వివిధ కార్యక్రమాలు మరియు కార్యకలాపాలను నిర్వహిస్తాయి. వీటిలో క్రీడా ప్రదర్శనలు, స్నేహపూర్వక మ్యాచ్‌లు మరియు ఫిట్‌నెస్ సవాళ్లు ఉంటాయి. ఈ కార్యకలాపాలు ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా యువకులు, చురుకుగా మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించేలా ప్రోత్సహించడానికి రూపొందించబడ్డాయి.అనంతరం వివిధ పోటీలలో గెలిచిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపాల్ ములుపోజు శ్రీనివాసాచారి, జోనల్ కో ఆర్డినేటర్ లు సాయికృష్ణ, శ్యామల, శిరీష, ప్రిన్సిపాల్ లు తేజావత్ అనిత, పర్వాన, అలేఖ్య ఆర్.ఎస్.టి. లఖ్పతి, ఆర్.ఎన్.డి. కమలాకర్, డిప్యూటి ఫైర్ ఆఫీసర్ శంకర్ లింగం, పి.ఇ.టి.లు ఘనశ్యామ్, మహేష్, చిర్ర సుమన్ గౌడ్, మూడు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను చెల్లించాలి



**-ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ అక్బర్ ఆలీ డిమాండ్..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 28( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను చెల్లించాలని, గతంలో 18 రోజుల సమ్మె సందర్భంగా ఒప్పందంలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, తక్షణమే ఈఎస్ఐ అమలకు కృషి చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ ఎస్కే అక్బర్ ఆలీ డిమాండ్ చేశారు. గురువారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లో రైటర్ బస్తి కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు గతంలో అంగీకరించిన దాని ప్రకారం తక్షణమే జీవో నెంబర్ 22ను అమలుచేసి వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధంగా జేఏసీతో అయిన ఒప్పంధం ప్రకారం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.చేస్తున్న పని ఆధారంగా స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతినెలా ఏడవ తేదీలోగా వేతనాలు చెల్లించాలని నిర్ణయించినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో పది నుంచి 20 తారీకు వరకు వేతనాలు చెల్లించడం లేదని, దీనివల్ల కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈరోజు సింగరేణిలో గుర్తింపు సంఘంతో జరుగుతున్న స్ట్రక్చరల్ సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని పెంచుతామని ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే వేతనాల పెంపుద లకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు ఏఐటీయూసీ కృషి చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో జరిగే కాంట్రాక్ట్ కార్మికుల పోరాటాలలో ఏఐటియుసి అగ్రభాగాన ఉంటుందని అందుకు కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు క్రిస్టఫర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల పెన్నిధి సీఎం సహాయ నిధి డిప్యూటీ మేయర్ ...



**నిజాంపేట్,నవంబర్ 28 (మనవార్త ప్రతినిధి రాజు)**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నిజాంపేట్ లోని డిప్యూటీ మేయర్ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన 22,000/- వేల రూపాయల విలువగల సీఎం సహాయనిధి,వి.బంగారమ్మ లబ్ధిదారులకు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు.

## మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంబాల సుధాకర్ ఆధ్వర్యంలో మాలలసింహగర్జన గోడపత్రికలు విడుదల

**నవంబర్ 28మన వార్త ప్రతినిధి**

హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్ లో డిసెంబర్ 1 న నిర్వహించనున్న మాలల సింహ గర్జన గోడపత్రికలు ఆవిష్కరణ కార్యక్రమాన్ని గురువారం కల్వకుర్తి పట్టణంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంబాల సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి మాల మహానాడు నాగర్ కర్నూల్ పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య ముఖ్యఅతిథిగా హాజరై నాయకులతో కలిసి మాలల సింహ గర్జన గోడపత్రికలు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘటితంతోనే హక్కులుసాధించుకోగలుగుతామని తెలిపారు. సభకు మాలలు పెద్ద ఎత్తున తరలివచ్చి సత్తా చాటాలని చెన్నయ్య పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాల ఉద్యోగుల సంఘం నాయకులు జెట్టి శ్రీనివాసులు, కూన సుధాకర్, శివ శంకర్, నాయకులు రాంపర్వతాలు, రావుల చెన్నకేశవులు, సామ శేఖర్, పంబల చంద్రశేఖర్,చింత రవి, నరేందర్ , రాము,రావుల శ్రీనివాసులు,కుమార్,స్వామినాథ్, రామకృష్ణ , నరేష్, మల్లేష్, మురళి, మనీ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన



**-మాజి ఉపసర్పంచ్ యుగేందర్..**

**హసన్ పర్తి నవంబర్ 28(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** హసన్పర్తి మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో గుండ ప్రమీల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ యుగేందర్ యాదవ్ వారిని ఓదార్చడం జరిగింది వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో పంజాల రాకేష్, బోళ్ల అంకుష,చీకట్లో కుమారస్వామి, బోళ్ల ఐలయ్య, ఆళ్ల గణేష్,కునూరు సురేష్,ఆళ్ల రాహుల్ మరియు కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## పూలె వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు



**శాయంపేట మన వార్త (నవంబర్ 28)** శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో పూలె యువజన సంఘం ఆధ్వర్యంలో పూలె వర్ధంతి సందర్భంగా పూలె యువజన సంఘము గౌరవ సలహాదారులు నాగుల పవన్ కళ్యాణ్ ,పూలె యువజన సంఘం అధ్యక్షులు పిట్టల వికాస్ పూలె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు అర్పించారు. అనంతరం పవన్ కళ్యాణ్,వికాస్ మాట్లాడుతూ జ్యోతి రావు పూలె జీవితం నేటి సమాజానికి ఆదర్శమని అన్నారు. మహిళలను వంటింటికే పరిమితం చేసిన ఆనాటి సమాజాన్ని ఎదిరించి తన భార్యకె విద్యను అందించి సమాజం చేత వెలివేయబడి అవమానించిన పట్టు వదలకుండా దేశంలోనే మొదటి మహిళా పాఠశాలను స్థాపించిన మహొన్నతుడు పూలె అని అన్నారు. అసమానతలు దేశంలో రూపుమాపాలని సత్యశోదక్ సమాజ్ ని స్థాపించి అంటరానివారి హక్కుల కోసం పోరాటం చేసారన్నారు. ఈ కార్యక్రమం లో పూలె సంఘం కార్యదర్శి పల్లెబోయిన అఖిల్,రిజ్వన్, ఎమ్మార్పిస్ గ్రామ అధ్యక్షులు పోతుగంటి సాంబరాజు,మీనాచారీ విజయ్, అశోక్, జోసెఫ్,శ్రీకాంత్, వంశీ, నాగరాజు,శ్రీనివాస్,శ్రవణ్, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ నిర్మాణానికి భూమి కేటాయించాలి



**శాయంపేట మన వార్త (నవంబర్ 28)** శాయంపేట మండలం కొత్తగట్టు సింగారం గ్రామ యూత్ ఆధ్వర్యంలో గ్రామం లో గ్రంథాలయం నిర్మాణం కోరకు భూమి కేటాయించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. అనంతరం యూత్ సభ్యులు సాయిక్రిష్ణ మాట్లాడుతూ గ్రంధాలయ నిర్మాణం కోరకు ధాతలు ఎవరైనా ఉంటే మాకు సహకరించాలని కోరాడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానుపాటి వేణు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపిల్ల పెండ్లికి చేయూత



**గంభీరావుపేట ,నవంబర్ 28 మన వార్త( ప్రతినిధి )**

పేదింటి ఆడపిల్ల పెండ్లికి రాష్ట్ర పద్మశాలి సంఘం జాయింట్ సెక్రెటరీ యెల్లె బాలకృష్ణ గురువారము రూ. 5016 ఆర్థిక సహాయం అందచేశారు. గంభీరావుపేట గ్రామానికి చెందిన మండల పరిధిలోని నాగంపేట గ్రామానికి చెందిన సామలేటి రాజేందర్ - రూపల కుమార్తె ఉషారాణి నిశ్చితార్థ వేడుకలు జరుగగా తన వంతు సహాయంగా బాలకృష్ణ నగదును వారికి అందించారు. కార్యక్రమం లో మండల పద్మశాలి అధ్యక్షుడు మేర్గ నాగభూషణం, మాజీ అధ్యక్షుడు యెల్లె బాబురావు, గంభీరావుపేట పద్మశాలి సంఘం అధ్యక్షుడు యెల్లె దేవేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీగాధ గణేష్, పద్మశాలి సంఘ నాయకులు మేర్గ రమేష్, యెల్లె గంగారాం,, సంబారి లక్ష్మి నారాయణ, యెల్లె దేవేందర్, మారెల్లి శ్రీనివాస్, దేవసాని దేవయ్య, ఇప్పకాయల దేవయ్య లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## దీక్ష దివాస్ విజయవంతం చేయండి



**కూకట్పల్లి, నవంబర్ 28(మనవార్త ప్రతినిధి రమేష్)**

తెలంగాణ తెచ్చుడో కేసీఆర్ చచ్చుడో అనే నినాదంతో మొదలైన తెలంగాణ ఉద్యమం 29 నవంబర్ 2009న కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టితే 9 డిసెంబర్ 2009 రోజున తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్ర నాలుగు కోట్ల ప్రజల కలల కోసం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో దేశంలోనే ప్రగతి పథంలో భారతదేశంలో అగ్రగామిగా నిలిపి చరిత్రలో నిలిచారు. ఈ సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు, కలిసి మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం దుండిగల్ నందు దీక్ష దివాస్ వేడుకలను జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాము. కాబట్టి అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా కోరారు.

## ఆర్థిక సహాయం అందజేత



**శాయంపేట మన వార్త (నవంబర్ 28)** శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నక్క ప్రశాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశానుసారం గ్రామ పార్టీ తరఫున పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు వైద్యుల వెంకట రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఐరబోయిన రాజు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి ముస్కుల నరేష్ రెడ్డి, జిల్లా ఎస్సీ విభాగం సభ్యులు తుడుం మహేష్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు నాలిక వెంకటేశ్వర్లు, ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి బుజ్జన్న, జిల్లా కమిటీ సభ్యులు పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి, సీనియర్ నాయకులు హైదర్, దుబాసి కృష్ణమూర్తి, బగ్గి బిక్షపతి, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, పో రెడ్డి రాజిరెడ్డి, పూల సదానందం, ముస్కుల శశికిరణ్, మంద్రి రమేష్, ఎండి మస్తాన్, గజ్జి రవి , అంకేశ్వరపు కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఎల్కతుర్తి మండల కేంద్రంలో బిజెపి పార్టీ నూతన బూతు కమిటీలు....



**- ఎల్కతుర్తి మండలంలోని గ్రామాలలో నూతన కమిటీలు.....**

**-మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కుడతాడి చిరంజీవి ఆధ్వర్యంలో..**

**ఎల్కతుర్తి నవంబర్ 28( మన వార్త ప్రతినిధి అడ్డూరి అనిల్)** రాష్ట పార్టీ పిలుపు మేరకు ఈరోజు ఎల్కతుర్తి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి అధ్వర్యంలో మండలంలోని దండేపల్లి గ్రామంలో 275, 276, 277, 278 బతులకు సంబంధించిన బూత్ కమిటీలు వేయడం జరిగింది,, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎలక్షన్ ఇంఛార్జి మాచర్ల కుమార్ గారు హాజరై మాట్లాడారు,, మండలంలోని ప్రతి బుతులో వంద సభ్యత్వాలు పూర్తి చేయాలని అలా పూర్తి చేసిన బుతులకు మాత్రమే బూత్ కమిటీలు వేయడం జరుగుతుంది అని అన్నారు, ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు,, ఈ కార్యక్రమంలో దండేపల్లి గ్రామ శక్తి కేంద్ర ఎన్నికల ఇంఛార్జి పల్లెపాటి మధుకర్, గ్రామ శక్తి కేంద్ర ఇంఛార్జి వంగ రవి, నరేడ్ల శంకర్, మాచర్ల తిరుపతి, కోలిపాక శ్రీనివాస్, మాచర్ల తిరుపతి, కృష్ణం రాజు, రవీందర్ రావు, ఉడత రంజిత్, జూపాక సతీష్, కడారి సంపత్ రావు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఆట వస్తువుల వితరణ...



**ఇల్లంతకుంట నవంబర్: 28 (మనవార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అథ్లెటిక్స్ లో రాష్ట్రస్థాయికి ఎంపికైనందున వారికి వల్లంపట్ల గ్రామ ఉపాధ్యాయులు వెలుముల విజయపాల్ రెడ్డి ఆట వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆటల్లో ముందు స్థాయిలో నిలబడి పాఠశాలకు గుర్తింపు తెచ్చే విధంగా ఉండడానికి పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా స్పోర్ట్స్ షూస్ ఖోఖో పోల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు దూసగోవర్ధన్,వ్యాయామ ఉపాధ్యాయులు సాబీర్,మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## ఆర్యవైశ్య కార్తీక మాస వన భోజనాలు



**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరు..**

**వేములవాడ, నవంబర్ 28, (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారి కార్తీక మాస వన భోజనాల కార్యక్రమాన్ని గురువారం అగ్రహారం జోడి ఆంజనేయస్వామి దేవస్థానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వన భోజనాలకు ఆర్యవైశ్యసంఘం సభ్యులందరూ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బుసదశరథం మరియు పట్టణ అధ్యక్షుడు సిద్ధంశెట్టి వేణు మరియు , జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీలు కొల్లూరి శ్రీనివాస్, దెబ్బేటి ప్రవీణ్, బూర్ల సందీప్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

## దీక్షా దివస్ ను విజయవంతం చేద్దాం...



**ఇల్లంతకుంట నవంబర్: 28 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పల్లె నర్సింహరెడ్డి మాట్లాడుతూ దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అల్గునూర్ చౌరస్తలో మానకొండూర్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో దీక్షా దీవస్,కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సిరిసిల్లా శాసన సభ్యులు కేటీఆర్ హాజరౌతున్నారని అన్నారు. కావున అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆనాడు వలస పాలకుల వివక్షపై స్వరాష్ట్రం కోసం తెలంగాణ పోరాటం చేశామని,ఇప్పుడు మరో పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అసమర్ధ పాలన చేస్తుందని విమర్శించారు. కేసీఆర్ నామ స్మరణ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మీటింగ్ జరుగడం లేదని రేవంత్‌రెడ్డి ప్రతి సభలో కేసీఆర్ స్మరణనే చేయడం తప్ప ఆయన ఏమి చేస్తాడో చెప్పడం లేదని విమర్శించారు. దీక్షా దివస్‌ను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలని అన్నారు. కేసీఆర్ దీక్ష చేయక పోతే తెలంగాణ వచ్చేదా అని ఒకసారి ఆలోచించాలని కోరారు. బీఆర్ఎస్,కేసీఆర్‌ను కనుమరుగు చేయడం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పడకేసిందని హామీలు నీటి మూటలయ్యాయని వాటిపై ఎండగడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు ఓగ్గు నర్సయ్య యాదవ్,కట్ట వెంకట్ రెడ్డి,ఉడుతల వెంకటేశం,నాయకులు కేవీఎన్ రెడ్డి,మీసరగండ్ల అనిల్ కుమార్,ఎంధ్ర చందన్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి..



**జమ్మికుంట, నవంబర్ 28( మన వార్త):**

లోక్ అదాలత్ లో పెండింగ్ కేసులు పరిష్కారం చేసుకోవాలని జమ్మికుంట పట్టణ సీఐ రవి తెలిపారు. జాతీయ న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 14 న రాష్ట్రంలోని అన్ని కోర్టులలో లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. లోక్ అదాలత్ లో రాజీపడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు,కుటుంబ తగాదాలు,భూ వివాదాలు వంటి కేసులు పరిష్కరించబడతాయని తెలిపారు. అలాగే చెక్ బౌన్స్ కేసులు, ప్రామిసరీ నోటు కేసులు, బ్యాంక్ కేసులు,చిట్ ఫండ్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, వైవాహిక వివాదాలు వంటి కేసులను పరిష్కరించుకోవాలని, రాజీ మార్గమే రాజ మార్గమని సూచించారు.

## 15 బస్తాల జైశ్రీరామ్ వరి ధాన్యం చోరీ..



**శంకరపట్నం:నవంబర్ 28(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో 15 బస్తాల జై శ్రీరామ్ వరి ధాన్యం చోరీకి గురైంది. గ్రామానికి చెందిన రైతు తుమ్మ వెంకటపతి ఈ వర్షాకాలంలో కోసిన వరి ధాన్యాన్ని ఓ రైస్ మిల్ వద్ద ఆరపోశాడు. బుధవారం సాయంత్రం కుప్పపోసి ఇంటికి వచ్చాడు గురువారం ఉదయం వెళ్లి చూడగా ధాన్యం చోరీకి గురైందని బాధిత రైతు తుమ్మ వెంకటపతి తెలిపారు. అదే మొలంగూర్ గ్రామంలో మంగళవారం రాత్రి రైతు దాసరి వెంకటయ్య కు చెందిన మూడు బస్తాల మొలకెత్తిన వడ్ల బస్తాలు చోరీకి గురయ్యాయి. బుధవారం ఉదయం నారుమరిలో విత్తనం వడ్లు చల్లడానికి వెల్లగా విత్తనం వడ్ల బస్తాలు లేకపోవడంతో రైతు బోరున విడిపించాడు.

## కులం పేరుతో దూషన కేసు నమోదు..

**జమ్మికుంట, నవంబర్ 28( మన వార్త):**

కులం పేరుతో దూషించిన ఎర్రం శెట్టి కృష్ణారావు పై కేసు నమోదు చేసినట్లు సీఐ రవి తెలిపారు. సీఐ వివరాల ప్రకారం జమ్మికుంట మండలం వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన పుల్లూరి సమ్మయ్య అల్లుడు రామంచ రాజు పాల డైరీ లో ఉద్యోగ నిమిత్తం నాలుగు నెలలు పని చేయడం జరిగింది. అతనికి మూడు నెలల జీతం ఇచ్చి, ఇంకొక నెల జీతం 10 వేల రూపాయలు ఇవ్వాల్సి వుండగా తన అల్లుడి జీతం డబ్బుల గురించి ఎర్రం శెట్టి కృష్ణారావు కి ఫోన్ చేయగా జీతం డబ్బులు ఎక్కడివిరా మీ దళితులు చేయబట్టే మా భాగస్వామ్యుల మధ్య గొడవలు అయ్యాయని, మీ జాతే అంతా మీ వల్లే మేము విడిపోయామని ,కులం పేరుతో దూషించినాడని పుల్లూరి సమ్మయ్య ఫిర్యాదు చేయగా, ఎర్రం శెట్టి కృష్ణారావు పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కళాకారుడి కుమార్తె కానిస్టేబుల్ గా ఎంపిక..



**వీణవంక,నవంబర్28( మన వార్త):** వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన ముత్యాల హుస్సేన్ కుమార్తె ప్రవళిక ఇటీవల ప్రకటించిన కానిస్టేబుల్ పరీక్షలో అర్హత సాధించి ట్రైనింగ్ పూర్తిచేసుకొని స్వగ్రామానికి వచ్చింది.కాగా హుస్సేన్ రామాయణ కళాకారుడు.ఒక కళాకారుడి కూతురు కానిస్టేబుల్ ఉద్యోగంలో సెలెక్ట్ అవడం పట్ల జమ్మికుంట సాంస్కృతిక కళాకారుల విభాగం మండల అధ్యక్షుడు డాక్టర్ వేముల అశోక్ సంతోషాన్ని వ్యక్తం చేసి,ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పేదరికం నుండి వచ్చిన కళాకారుడి కుమార్తె ఇంతటి గొప్ప విజయాన్ని అందుకోవడం సంతోషంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో నిమ్మల శంకర్,నీల మహేందర్,సతీష్,భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఆర్యవైశ్య సంఘం మహాసభ ఆధ్వర్యంలో
## కార్తీక మాస వనభోజన కార్యక్రమం...



**వేములవాడ, నవంబర్ 28, (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం మహాసభ ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజనాల కార్యక్రమాన్ని గురువారం రోజున అగ్రహారం జోడి ఆంజనేయస్వామి దేవస్థానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ వన భోజనాలకు ఆర్యవైశ్య సంఘం సభ్యులందరూ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఆర్యవైశ్య మహిళలు అందరూ పారాయణం చేసి భక్తి పాటలు పాడడం జరిగింది.ఈ కార్తీక మాస వన భోజన కార్యక్రమానికి ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సిద్ధంశెట్టి వేణు మరియు వారి కార్యవర్గం ఆర్యవైశ్య పుర ప్రముఖులు ఆర్యవైశ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అల్గునూర్ దీక్షదివాస్ ని జయప్రదం చేయండి...



**-మాజీ జెడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు...**


**ఇల్లంతకుంట నవంబర్: 28 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,మాట్లాడుతూ అల్గునుర్ లో దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.అల్గునుర్ చౌరస్తాలో మానకొండూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్,ఆధ్వర్యంలో దీక్ష దివాస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సిరిసిల్ల శాసన సభ్యులు కేటీఆర్ హాజరవుతున్నారని అన్నారు.అధిక సంఖ్యలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఆనాడు తెలంగాణ కోసం పదవీ త్యాగం చేసి ప్రాణత్యాగానికి సైతం సిద్ధపడి కెసిఆర్ సచ్చుడో,తెలంగాణ వచ్చుడో అని పిడికిలి బిగించి 2009నవంబర్ 29న సిద్దిపేట రంగదాంపల్లి చౌరస్తా లో ఆమరణ దీక్షకు వెళ్తున్న సందర్భంలో కెసిఆర్ ను అల్గునూర్ చౌరస్తా లోనే అరెస్టు చేయడం అక్కడినుండి ఖమ్మం జైలుకు తరలించడం అక్కడినుండి హైదరాబాద్ కి తరలి%శీ%చడం,ఆసందర్భంలో హాస్పిటల్ బెడ్ మీద నుంచే కెసిఆర్ ఆమరణ నిరాహారదీక్ష కు పూనడంతో ఉద్యమం ఉవ్వెత్తున లేవడం,పార్లమెంట్ రణరంగం గా మారి తెలంగాణ ఇవ్వక తప్పని అనివార్య పరిస్థితి ఏర్పడి స్వరాష్ట్ర కల సాకారం చేసుకోవడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అంత ప్రాముఖ్యత ఉన్న మన అల్గునూర్ లో రేపు దీక్షదివాస్ జరగడం ఆ ప్రదేశం మన మానకొండూర్ నియోజకవర్గం లో ఉండడం మనందరికీ గర్వకారణం.మహానాయకుడు కెసిఆర్ దీక్ష చేపట్టిన రోజును మన ఇంటి పండగలా భావించుకొని ప్రతి ఒక్క కార్యకర్త విధిగా పాల్గొని విజయవంతం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిదీ.కావున మండలంలోని ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,అన్ని అనుబంధ సంఘనాయకులు,మహిళా సంఘాల నాయకులు, బిఆర్ఎస్ శ్రేణులు హాజరై.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుచున్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం




**జగిత్యాల,నవంబర్ 28 ( మన వార్త ప్రతినిధి సాకేత)** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వ కోడూరు గ్రామంలో వ్యవసాయ బావిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఆ ప్రాంత ప్రజలు గుర్తించడం జరిగింది. అతని పేరు వివరాలు ఏది తెలియకపోగా తన కుడి చేతి పైన సౌజన్య అనే పేరు టాటూ గా ఉందని ఎడమ చేతి పైన నాలుగు ధ్రువాలు కలిసిన ఒక టాటూ ఉందని గుర్తించడం జరిగింది. ఆ వ్యక్తి తనకు తానుగా వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడ లేదా ఏదైనా ఇతర కారణాలవల్ల అతన్ని వ్యవసాయ బావిలో తోసారా అనే విషయం అయితే ఇంకా తెలియలేదు. దీనిపైన విషయం అందిన వెంటనే గొల్లపల్లి పోలీస్ బృందం హుటాహుటిన అక్కడికే చేరుకొని మృతదేహాన్ని సేకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది. మార్చురీకి మృతదేహాన్ని పంపించి భద్రపరిచామని ఎవరైనా మృతదేహాన్ని గుర్తుపట్టి వివరాలు తెలిపిన యెడల వారికి అందజేయడం జరుగుతుందని గొల్లపల్లి ఎస్సై సతీష్ తెలిపారు. మృతదేహానికి సంబంధించిన వివరాలు తెలిసినవారు సంబంధిత పోలీస్ స్టేషన్ కి వచ్చి విషయాన్ని వెల్లడించగలరు లేదా గొల్లపల్లి ఎస్సై సతీష్ 87126 56826 నెంబర్ కు సంప్రదించి వివరాలు తెలుపగలరని గొల్లపల్లి ఎస్సై సతీష్ పేర్కొన్నారు.

## తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్
## భారీ ఎత్తున చేసేందుకు ఏర్పాట్లు..




**మన వార్త** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తున్న చిత్రం పుష్ప - 2. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై సుకుమార్ దర్శకత్వంలో తెరెకెక్కిన ఈ సినిమా డిసెంబరు 5న ప్రేక్షకులు ముందుకు రాబోతుంది.ప్రస్తుతం చివరి దశ షూటింగ్ ఉన్న ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తుండగా సునీల్, ఫాహద్ ఫాజిల్, అనసూయ భరద్వాజ్, రావు రమేష్, జగపతిబాబు తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.తాజాగా పుష్ప 2 సినిమా సెన్సార్ పనులు పూర్తి చేసుకుంది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికేట్ జారీ చేసింది సెన్సార్ బోర్డ్. మొత్తంగా 3 గంటల 20 నిమిషాలు రన్ టైమ్ తో వస్తున్నట్టు సమాచారం. మరోవైపు ఈ సినిమా నవంబర్ 29 అనగా శుక్రవారం ముంబై లోమద్యాహ్నం 2.00 గంటలకు ప్రెస్ మీట్ నిర్వహించనున్నారు. ఇక తెలుగు రాష్ట్రాల ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నవంబర్ 30 శనివారం చిత్తూరు లో భారీ ఎత్తున చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు మేకర్స్. హైదరాబాద్ లో ప్రీ రిలీజ్ ఈవెంట్ పైతర్జన భర్జనలు జరుగుతున్నాయి. దాదాపుగా లేనట్టే అని టాక్ కూడా ఇండస్ట్రీలో వినిపిస్తుంది. మొదట యూసఫ్ గూడాలో చేసేందుకు నిర్ణయించిన అనుమతులు రాలేదని తెలుస్తోంది. ఇటీవల కిస్సిక్ సాంగ్ రిలీజ్ చేసిన మేకర్స్, ఈ సినిమాలో మరొక సాంగ్ ను రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా వరల్డ్ వైడ్ గా ఆరు భాషల్లో డిసెంబర్ 5 న 12000 థియేటర్ లలో రిలీజ్ కానుంది.

## ఆకట్టుకుంటున్న అల్లరి నరేష్ బచ్చలమల్లి టీజర్
## నాకు నచ్చినట్లు బ్రతుకుతా..




**మన వార్త** టాలీవుడ్ ప్రముఖ హీరో అల్లరి నరేష్ ప్రస్తుతం బచ్చలమల్లి అనే సినిమలో హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాకి సాయి దుర్గ తేజ్ తో సోలో బ్రతుకే సో బెటర్ సినిమాతో హిట్ అందుకున్న తెలుగు డైరెక్టర్ సుబ్బు దర్శకత్వం వహిస్తున్నాడు.మలయాళ బ్యూటిఫుల్ హీరోయిన్ అమృతా అయ్యర్ హీరోయిన్ గా నటిస్తోంది.హాస్య మూవీస్ బ్యానర్ పై రాజేష్ దండ నిర్మిస్తుండగా విశాల్ చంద్ర శేఖర్ సంగీతం అందిస్తున్నాడు. రావు రమేష్, రోషిని, అంకిత్ కొయ్య, హరితేజ, వైవా హర్ష తదితరులు ప్రధాన తారాగణంగా నటిస్తున్నారు. ఈరోజు ఈసినిమా టీజర్ రిలీజ్ అయ్యింది. ఇప్పుడు ఈ తేజ్జర్ విశేషాలేంటో చూద్దాం..ముందుగా కావేరీ నేను నీతో కొంచెం మాట్లాడాలి అంటూ అల్లరి నరేష్ హీరోయిన్ తో చెప్పే డైలాగ్ తో టీజర్ స్టార్ట్ అవుతుంది. అయితే ఇందులో అల్లరి నరేష్ మందు, సిగరెట్ తోపాటు ఇంకా చాలా అలవాట్లు ఉన్నాయంటూ చెబుతూ హీరోయిన్ కి ప్రపోజ్ చేస్తాడు. ఆ తర్వాత కానిస్టేబుల్ గా పని చేస్తున్న రావు రమేష్ తో గొడవలు, మదర్ సెంటిమెట్ సీన్స్, యాక్షన్ ఫైట్స్ టీజర్ పై ఆసక్తి పెంచాయి.ఇక బచ్చలమల్లి ఎవరి మాట వినను.. నాకు నచ్చినట్లు బ్రతుకుతా అంటూ చెప్పే డైలాగులు టీజర్ కి హైలెట్ గా నిలిచాయి. అలాగే ఈ సినిమాలో అల్లరి నరేష్ గెటప్ కూడా రెబల్ గా ఉంది. దీంతో గతంలో సాఫ్ట్ గా, కామెడీ పాత్రలు చేసి అలరించిన హీరో అల్లరి నరేష్ ఈ మధ్య గేర్ చేంజ్ చేసి సీరియస్ పాత్రలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అలాగే లవ్ %డ% మదర్ సెంటిమెంట్ బ్యాక్ డ్రాప్ తో కట్ చేసిన బచ్చలమల్లి టీజర్ ఇంట్రెస్టింగ్ గా ఉంది.ఈ విషయం ఇలా ఉండగా ఈ సినిమా డిసెంబర్ 20న వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. టీజర్ తో అలరించిన బచ్చలమల్లి థియేటర్ లో ఎలాఅ ఆకట్టుకుంటాడో చూడాలి.